క్లుప్తంగా

పారిశుధ్య పనుల పరిశీలన



నరసాపురం 1వ వార్డులో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

నరసాపురం రూరల్: పట్టణంలోని శ్రీహరిపేట 1వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ సోమవారం పర్యటించారు. వార్డులో తాగునీటి సరఫరా, డ్రైన్లు, పారిశుధ్య పనుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమెవెంట మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి హనుమజ్జయంత్యుత్సవాలు



పంచముఖ ఆంజనేయునికి అభిషేకం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక యడ్లబజారు సెంటర్లో కొలువై ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో రేపటి నుంచి హనుమజ్జయంత్యుత్సవాలు ప్రారంభించనున్నారు. ఈ నెల 14న హనుమజ్జయంతి సందర్భంగా బుధవారం నుంచి ఆలయంలో స్వామివారికి గంధసిందూరం, తమల పాకులు, తులసీ దళాలతో సామూహిక సహస్ర నామార్చనలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు రమణ స్వామి తెలిపారు. ఈ పూజలు చేయించుకునే భక్తులు పూజా ద్రవ్యముల కొరకు రూ. 558 నగదు చెల్లించాలన్నారు.

ప్రత్యేక అలంకరణలో క్షీరారామలింగేశ్వరస్వామి



ప్రత్యేక అలంకరణలో క్షీరారామలింగేశ్వరస్వామి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. సోమవారం ఉదయం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి అభిషేకాలు, జనార్ధనస్వామికి అర్చనలు, లక్ష్మీపార్వతి అమ్మవార్లకు కుంకుమ పూజలు, గోపూజ చేశారు. రాత్రి 7 గంటలకు స్వామివారికి పంచహారతుల కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఏఎస్ఎన్ఎం కళాశాలలో రెడ్ క్రాస్ దినోత్సవం



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: ప్రతి విద్యార్థి రక్తదానం చేయడంలో ముందుండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అన్నారు. సోమవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ రెడ్ క్రాస్, తలసీమియా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. జువాలజీ అధ్యాపకులు ఎం రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకులు బి సుబ్బలక్ష్మి, హెప్సీబా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు

సాక్షి, భీమవరం: స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభిస్తునట్టు కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల సిబ్బంది పట్టణం పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారన్నారు. తమ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులున్నాయని ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 10 నుంచి కళాశాల కార్యాలయంలో అడ్మిషన్ల కోసం సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాల కోసం 08816 22345, 98664 45077 నంబర్లకు సంప్రదించాలని ఆమె కోరారు.

ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రంగారావు

సాక్షి, భీమవరం: ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ (ఐఏఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భీమవరానికి చెందిన న్యాయవాది చెల్లబోయిన రంగారావు ఎన్నికయ్యారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఐఏఎల్ రాష్ట్ర మహాసభల్లో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించినట్టు రంగారావు సోమవారం తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నెక్కంటి క్రాంతికుమార్, అశోక్‌కుమార్ , వైవీ ఆనంద్, యేలేటి న్యూటన్, మల్లుల శ్రీనివాసు, బండి వెంకటేశ్వరరావు, నున్న సీతారామయ్య కార్యవర్గసభ్యులుగా ఎన్నికైనట్టు వివరించారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే గర్వకారణం



మొగల్తూరులో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు



లక్ష్మణేశ్వరంలో రహదారి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మొగల్తూరు: మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు దేశానికే గర్వకారణమని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. సోమవారం మొగల్తూరు సత్రవుపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం- 1 భవనాన్ని, రూ.15 లక్షలతో అబ్రహంపేటలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసాపురం మండలంలో రూ.9.60 కోట్లతో 24 సచివాలయ భవనాలు, మొగల్తూరు మండలంలో రూ.8 కోట్లతో 20 సచివాలయ భవనాలు నిర్మించుకున్నట్టు తెలిపారు. అంతేక సచివాలయాలతో పాటు ఆర్‌బీకేలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ధ్యేయంగా వలంటీర్లను నియమించుకున్నట్టు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామంలోనూ సచివాలయాలు ఏర్పాటు చేసి అన్ని శాఖలకు సంబంధించి సుమారు 15 మంది ఉద్యోగులను నియమించి పాలనను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. పార్టీలు, మతాలు, కులాలకతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతీ ఇంటికి వెళ్లిన సందర్భంలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే గృహ సారథులు, కన్వీనర్ల, దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ముందుగా గ్రామంలోని సత్రవుపాలెం చేరుకున్న ఆయనకు గ్రామస్తులు, వలంటీర్లు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, జెడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాపూజి, బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు దూసనపూడి దొరబాబు, డీవీవీ సత్యనారాయణ, లింగం ఏసుబాబు, ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు, వార్డు మెంబర్ రామనాథం బుజ్జి, నాయకులు కర్రి ఏసుబాబు, మోటుపల్లి రాంభాష్కరరావు, గుబ్బల నారాయణ మూర్తి, కుక్కల కృష్ణమోహన్, బొడ్డుపల్లి సుబ్బారావు, బొక్కా నాగరాజు, పాలా రాంబాబు, తన్నీడి గిరి, రంగిశెట్టి ఏసు, కుమార్ రాజా, కోనాల ప్రసాద్, బర్రి వెంకన్న, బాషా,కుక్కల మణి, పోతుల రమేష్ పాల్గొన్నారు.

గ్రామాల రహదారులకు మహర్దశ

నరసాపురం రూరల్: నరసాపురం నియోజకవర్గంలో రహదారి నిర్మాణాలకు కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరంలో రూ.2.70 లక్షలతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రాజీవ్ నగర్ నుంచి పితానిమెరక, వైఎస్‌పాలెం గ్రామాల మీదుగా మొగల్తూరు మండలంలోని రామన్నపాలెం వరకూ ఈ రోడ్డు నిర్మిస్తామన్నారు. పంచాయతీ రహదారిని ఆర్‌అండ్‌బీ రహదారిగా మార్పుచేసి రూ.2.70 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఈరోడ్డు కనెక్టివిటీగా ఇప్పటికే రూ.2 కోట్లతో రామన్నపాలెం నుంచి వంతెన, సీసీ రహదారి నిర్మాణ పనులు పూర్తవుతున్నాయన్నారు. మొత్తం రూ.4.70 కోట్లతో నరసాపురం, మొగల్తూరు మండలాలను కలుపుతూ ఈ రహదారిని అభివృద్ధి చేస్తున్నట్టు ప్రసాదరాజు పేర్కొన్నారు. నరసాపురం మండలంలో రహదారుల నిర్మాణానికి రూ.100 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. లక్ష్మణేశ్వరం నుంచి పెదమైనవానిలంక వరకూ మరో రూ.20 కోట్లతో రహదారి నిర్మాణ పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బియ్యపుతిప్ప నుంచి వేముల దీవి, చినమైనవానిలంక, పెదమైనవానిలంక గ్రామాల మీదుగా కేపీపాలెం వరకూ గల రహదారి నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల చైర్మన్ బర్రి లీలా శంకర్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, ఎంపీటీసీ కోలపర్తి రామకృష్ణ, ఆర్అండ్‌బీ డీఈ జీవీఎస్ కిరణ్ కుమార్, ఏఈ నిక్కీక్రజ్, పార్టీ మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, ఆత్మకమిటీ చైర్మన్ కడలి రాంబాబు, అంద్రాజు చల్లారావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు మత్తే సువర్ణరాజు, వెన్నా మురళి, కడలి ఆదినారాయణ, కడలి పద్మరాజు, పెమ్మాడి సుదాకర్, మద్దుల సురేష్, దేశంశెట్టి సురేష్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని త్వరగా తరలించాలి



పెనుగొండలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు

పెనుగొండ: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యాన్ని త్వరితగతిన రైతు భరోసా కేంద్రం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల విక్రయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం పెనుగొండ పరిసర ప్రాంతాల్లో పర్యటించి రైతులకు సూచనలు చేసారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో ధాన్యం కొనుగోలు మండల స్థాయి కమిటీ సభ్యులతో చర్చించారు. ప్రతి ఒక్కరూ రైతుల ధాన్యాన్ని రైసు మిల్లులకు త్వరగా చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తడసిన ప్రతి ధాన్యం గింజకూ మద్దతు ధర



యలమంచిలి మండలం అడవిపాలెంలో రైతులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

యలమంచిలి: అకాల వర్షాలకు తడసిన ప్రతి ధాన్యం గింజకు ప్రభుత్వం పూర్తి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ రైతులకు భరోసా ఇచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించి తడచిన ధాన్యం రాశులను పరిశీలించారు. అనంతరం అడవిపాలెం రైస్‌మిల్లు వద్ద రైతులతో ఆయన మాట్లాడారు. తడసిన ధాన్యానికి మద్దతు ధర ఇచ్చే విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి రైతులకు పూర్తి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటారన్నారు. ఆఫ్‌లైన్‌లో ధాన్యం అమ్మకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఆఫ్‌లైన్ అమ్మకాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా సంబంధిత రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సిబ్బందికి సమాచారమిస్తే వ్యవసాయ అధికారులు మీకు అండగా ఉండి న్యాయం చేస్తారన్నారు. శ్రీనివాస్ వెంట ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్, వైఎస్సార్ సీపీ నాయకులు తోట రామకృష్ణ, బుంగా జయరాజు, సిర్రా నాగరాజు, బొలిశెట్టి గణపతి, ఉదయ భాస్కర్ ఉన్నారు.

లక్ష్మీపాలెం గ్రామ దేవతల దర్శన

లక్ష్మీపాలెం గ్రామ దేవతలు కనకదుర్గమ్మ, మారమ్మ, పోతురాజు జాతర సందర్భంగా సోమవారం లక్ష్మీపాలెం వెళ్లి గ్రామ దేవతలను జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధనను శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయన వెంట ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ సర్పంచ్ గటిగంటి మహేష్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మోకా ఏడుకొండలు వైఎస్సార్ సీపీ నాయకులు ఆరుమిల్లి లక్ష్మణరావు, మోకా ప్రేమ్‌చంద్ ఉన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా వైద్య సేవలు



కొత్తపేటలో ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ కవురు భారతి

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కవురు భారతి అన్నారు. పాలకొల్లు మండలం కొత్తపేట గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించి రోగులకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఎంపీటీసీ పెదపాటి వెంకటరత్నం, వైసీపీ నాయకుడు కవురు భాస్కరబాబు, పంచాయతీ కార్యదర్శి ఓదూరి సూర్యప్రకాశరావు, సచివాలయ కార్యదర్శి మానెం జానకిరామచంద్ర, మెడికల్ ఆఫీసర్ డా.లీనా సుప్రియ, హెచ్‌వీ స్వర్ణలత, ఎంఎల్‌హెచ్‌పీ అనూష, ఏఎస్ఎం సునీత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కాపవరంలో....

కాపవరం సచివాలయ ఆవరణలో లంకలకోడేరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. అడ్డాల ప్రతాప్‌కుమార్ రోగులకు వైద్య సేవలందించారు. గర్భిణీలు, బాలింతలు, డయాబెటిక్, రక్తహీనత, ఇతర అనారోగ పీడితులను పరీక్షించి వైద్య సేవలందించారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థ లేకుండా ధాన్యం కొనుగోలు



సమావేశంలో మాట్లాడుతున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: రైతే రాజు అన్నపదానికి న్యాయం చేయాలంటే దళారి వ్యవస్థ లేకుండా రైతే నేరుగా ధాన్యం విక్రయించుకునేలా చేయాలనే సంకల్పంతో ఆర్‌బీకేలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ అన్నారు. సోమవారం తాతాజీ తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నాటి టీడీపీ ప్రభుత్వం 2014 నుంచి 2018 వరకూ క్వింటాల్ ధాన్యం ధర రూ. 1,470 నుంచి రూ.1,550 ఉండేదని దీనిలో తేమశాతం, కూలీలు, ట్రాన్స్‌పోర్టు పేరు చెప్పి క్వింటాలుకు రూ.1,100 రైతులచేతికి ఇచ్చేవారని అన్నారు. జగనన్న ప్రభుత్వం క్వింటాల్ ధర రూ. 1,868 నుంచి నేడు రూ. 2040 మద్దతు ధర కల్పించిందన్నారు. నాడు చంద్రబాబు వ్యవసాయం దండగని నేడు రైతులపై ఎనలేని ప్రేమ చూపించడం చూస్తుంటే రాజకీయ లబ్ధికోసమేనని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రతి గ్రామంలో రైతుల చుట్టూ తిరిగి పొలాల్లో దిగి పబ్లిసిటీ కోసం ఫొటోలకు పోజులిస్తున్నారని విమర్శించారు. రైతులపై అంత ప్రేమ ఉంటే నీలం తుఫాన్, లైలా తుఫాన్ల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రూ.1,080 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా తాత్సారం చేసినప్పుడు చంద్రబాబును ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. రైతులపై నేడు చూపిస్తున్న ప్రేమ నాడు ఏమైందని రామానాయుడును ప్రశ్నించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికే టీడీపీ ప్రభుత్వంలో ఉన్న పెండింగ్ సబ్సిడీతో పాటు నేడు ఇన్‌పుట్ సబ్సిడీలు కలిపి రూ. 3 వేల కోట్ల వరకూ రైతులకు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు చెన్ను విజయ్, పాలపర్తి కృపానాథ్, పెచ్చెట్టి కృష్ణాజి, కొరగింజల శ్రీను, దిద్దే చిట్టిబాబు, మండెల బుజ్జి, చోడగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడపాడు వెంకమ్మ జాతర



మేడపాడులో గ్రామదేవతలు వెంకమ్మ, కనకదుర్గమ్మ, జువ్వాలమ్మవార్ల జాతర

యలమంచిలి: మేడపాడు గ్రామ దేవతలు వెంకమ్మ, కనకదుర్గమ్మ, జువ్వాలమ్మ అమ్మవార్ల జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తల ఆధ్వర్యంలో జాతర నిర్వహణ కమిటీ పర్యవేక్షణలో అమ్మవార్ల ఘటాలకు ఆదివారం రాత్రి గ్రామానికి దక్షిణం వైపున సోమవారం రాత్రి ఉత్తరం వైపున జాతర నిర్వహించారు. మంగళవారం రాత్రి బలిహరణ, ఊయల ఉత్సవం నిర్వహించి అమ్మవార్లను ఆలయ ప్రవేశం చేస్తారు. అప్పటి నుంచి ఐదు రోజులపాటు తీర్థ ఉత్సవాలు నిర్వహించడంతోపాటు ఆఖరి రోజు మాంసాహారంతో అన్నసమారాధన ఏర్పాటు చేయడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ధర్మకర్తలు, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవార్ల ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

కాళ్లకూరు వెంకన్నకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకణలో స్వామి అమ్మవార్లు

కాళ్ల : కాళ్లకూరులో వేంచేసియున్న స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు భక్తులందరితో కలిసి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు చేశారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు దండు వెంకట కృష్ణంరాజు-స్రవంతి దంపతులచే చక్రాబ్ధి మండలార్చన, శ్రీ పుష్పయాగం, ద్వాదశ ప్రసాదములు నివేదన, నీరాజన, మంత్రపుష్పములు ఘనంగా జరిపారు. అనంతరం భక్తులందరికీ 12 రకాల విశేష ప్రసాదాల వితరణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ పాలకమండలి అధ్యక్షుడు దండు వెంకట కృష్ణంరాజు, సభ్యులు, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

శాస్త్రోక్తంగా చండీహోమం



ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక మెంటేవారి తోటలో కొలువైన శ్రీబాలత్రిపుర సుందరీదేవి అమ్మవారి దేవస్థానం వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం సంప్రదాయబద్ధంగా చండీహోమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో తొలుత అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, గణపతి హోమం, విజయ గణపతికి గరిక పూజ నిర్వహించారు. అనంతరం మద్దాల సత్యనారాయణ, లక్ష్మి బ్రహ్మాజీ దంపతులచే చండీహోమం చేశారు.

స్పందనకు ఏడు ఫిర్యాదులు

ఆకివీడు : స్పందన కార్యక్రమానికి ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.శ్రీకర్ సోమవారం చెప్పారు. ఇంటింటికీ వెళ్లే రేషన్ వాహనం షాపు నెం.29, 30, 31కి సంబంధించి రేషన్ బియ్యం రోడ్డుమీదే ఇస్తున్నారని, స్థానిక వనువుల మ్మవారి గుడి వద్ద ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలం ఆక్రమణలకు గురవుతుందని ఫిర్యాదు వచ్చిందన్నారు. మోరా కుటుంబరెడ్డికి ఇచ్చిన ఇంటి స్థలం రెండు సెంట్లు కన్పించడంలేదని, పట్టా స్థలం ఇప్పించాలని, తన భర్త నుంచి తనకు రక్షణ కల్పించి, అతని నుండి వేరు చేయాలని తదితర ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

మొగల్తూరు, మొగల్తూరు జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో యువతి, యువకుడుకి తీవ్ర గాయాలయ్యాయి. సీఐ సురేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మొగల్తూరులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు నుంచి స్కూటీపై ప్రయాణిస్తున్న యువతి, యువకుడు బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

జూదరుల అరెస్టు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం దేగాపురంలో పేకాట శిబిరంపై దాడిచేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై మోహన్‌రావు తెలిపారు. వారి నుంచి రూ.2,400 స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

ఆకివీడు : స్థానిక సిద్ధాపురం రోడ్డులో ధర్మాపురం వద్ద ఈ నెల 6వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.రాజారెడ్డి చెప్పారు. ధర్మాపురం వద్ద నడిచి వెళుతున్న బొండాల దుర్గ ప్రసన్నను మోటార్‌సైకిలిస్టు ఢీకొట్టగా ఆమె రోడ్డుపై మరో పక్కగా పడగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆమె కాలు నుజ్జయిన విషయం తెలిసిందే. విజయవాడ ఆంధ్ర హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న ఆమె ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు అభినందన

పెనుమంట్ర: మండలంలోని నెగ్గిపూడిలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యాలయం (గురుకుల పాఠశాల)లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 78.12శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ చింతపల్లి వీవీయస్ స్వామి సోమవారం తెలిపారు. పాఠశాల నుంచి 32 మంది విద్యార్థులు హాజరుకాగా 25 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన వారిని ఆయన అభినందించారు.

సగంచెరువులో హిందూ ధర్మప్రచారం

పాలకొల్లు అర్బన్: జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల వివరం తెలుసుకోవడం వల్ల మధ్యాత్మ ఆరాధనతో ధర్మ స్థాపన జరుగుతుందని త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక (మామిడికుదురు) కమిటీ అధ్యక్షుడు బండారు సత్యనారాయణ అన్నారు. పాలకొల్లు మండలం సగంచెరువులో సోమవారం హిందూ ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంతాన్ని వివరించారు. గ్రామంలోని భక్తులకు భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, బ్రహ్మాజీ, అభిమన్యరాజు, విశ్వనాథ్, సత్యవతి పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

పెనుగొండ: ములపర్రు పంచాయతీ కార్మికులకు వేతనాలు సత్వరం చెల్లించాలని సీఐటీయూ నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీవోకి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. నాలుగు నెలలు పంచాయతీలో వేధింపులు పెరిగాయని, తీవ్ర దుర్భాషలాడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. 10 నెలలుగా వేతనాలు నిలుపు చేసారని ఆరోపించారు. బోర్డు సభ్యులకు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, వేతనాలు సత్వరం చెల్లించాలని కోరారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం



వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్

నరసాపురం: నరసాపురం గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం సోమవారం ప్రారంభమయ్యింది. లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో 40 రోజుల పాటు జరిగే ఈ శిక్షణా శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ వె.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులకు, పిల్లలకు ఉపయోగపడేలా ఏటా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి అల్లు బాబూరావు, డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

తపాలా బీమా ఏజెంట్స్ ఎంపికకు 15న ఇంటర్వ్యూలు

సాక్షి, భీమవరం: భీమవరం పోస్టల్ డివిజన్ పరిధిలో తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా పథకంలో కమిషన్ బేసిక్‌పై ఏజెంట్లుగా పనిచేయడానికి దరఖాస్తులు కోరుతున్నట్టు భీమవరం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ పి.బాలసుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్ విద్యార్హత గల అభ్యర్థులు ఈనెల 15న భీమవరం హెడ్ పోస్టాఫీసులు ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.